**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 5 ఏప్రిల్, 2020.**

**కరోనాపై అందరూ ఒక్కటై పోరాడాలి**

కరోనాపై మతం ముద్ర వేయొద్దని, భారతీయులుగా ఐక్యంగా పోరాడుదామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపును ఆహ్వానిస్తున్నాం. ఢిల్లీలో జరిగిన ప్రార్దనా సమావేశాల తర్వాత దేశంలో కొత్త ప్రాంతాలకు కరోనా విస్తరించడంతో ఈ ప్రచారం ముమ్మరమైంది. మతోన్మాదులు దీన్నొక రాజకీయ అస్త్రంగా మలచుకున్నారు. ఈ పూర్వరంగంలో మన రాష్ట్రంలోనూ కొత్త కేసులు బయట పడ్డాయి. డాక్టర్లు కుల, మతాలకతీతంగా రోగులందరికీ వైద్యం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయపార్టీల సహకారం కూడా తీసుకొని కరోనాను సమర్దవంతంగా అరికట్టాలని కోర్తున్నాము.

కరోనాను అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వైద్య సిబ్బంది, డాక్టర్లు, పోలీసు, మున్సిపల్ సిబ్బందికి ఈ నెల పూర్తి వేతనాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ముదావహం. వారికి రక్షణ కవచాలు కూడా అందించాలి. వలస కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి